కులమే కాదు...ఆస్తుల గణన కూడా?

సర్వేలో ప్రజల ఆస్తుల వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కులగణన కార్యక్రమంలో కులమే కాదు, ఆస్తుల గణన కూడా చేయడంపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వేను చేపట్టిన విషయం విదితమే. కార్యక్రమ విధివిధానాల పేరుతో తొలుత ప్రజాభిప్రాయం సేకరించింది. ఆచరణలో ప్రజాభిప్రాయాన్ని గౌరవించిన దాఖలాలే లేవు. కేవలం యాప్ ద్వారా కులగణన సర్వేను మొక్కుబడిగా ప్రారంభించింది. కులగణనలో ఆస్తులు, వ్యక్తిగత వివరాలూ కూడా సేకరించడంతో ప్రజల నుంచి అక్కడక్కడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతి వ్యక్తి పేరు, వయసు, లింగం, భూమి (వ్యవసాయ-వ్యవసాయేతర), ఇంట్లోని పశువులు, వృత్తి, అన్ని రకాలుగా వచ్చే ఆదాయం, కులం, ఉపకులం, విద్యార్హత, నివాసం ఉండే ఇల్లు, మంచినీటి సదుపాయం, టాయిలెట్లు, గ్యాస్ ఉందా లేదా అనే వివరాలు సేకరించారు. అద్దెకు ఉన్నవారి నుంచి సైతం ఈ వివరాలన్నీ సేకరించడంపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామాల్లో కోళ్లు, పందులు, మేకలు, గొర్రెలు వంటి పశువు లెక్క కూడా నమోదు జరుగుతోంది. ఆస్తి వివరాలు చెప్పడానికి ప్రజలు జంకుతున్నారు. అక్కడక్కడా క్షేత్రస్థాయి సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురుస్తోంది. దీంతో. సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన యాప్‌లో ఆప్షన్స్ ప్రకారం నమోదు చేస్తున్నామంటూ సమాధానం ఇస్తున్నారు.

సిబ్బందికి సర్వర్ సమస్యలు

మరోవైపు సర్వర్ కూడా మొరాయిస్తోంది. అయినప్పటికీ సెలవు రోజుల్లో సైతం నిర్వహించడంతో జిల్లాలో సుమారు 92 శాతం పూర్తయింది. ఈ నెల 4 నాటికి సర్వే పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావటంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఒత్తిడికి గురవుతున్నారు. ఒక సచివాలయ పరిధిలో ఓ కుటుంబం మ్యాపింగ్ అయి ఉంటుంది. కానీ ప్రస్తుతం వారు మరో చోటికి మారిపోయి ఉంటారు. సర్వే సమయంలో సచివాలయ ఉద్యోగులు ఇంటికి వస్తే వారు అందుబాటులో ఉండట్లేదు. దీంతో కుటుంబంలో ఒకరి వేలి ముద్రలు మాత్రమే తీసుకుంటున్నారు. ఫోన్ నెంబరుకు ఒటిపి వెళ తోంది. అయితే, ఉద్యోగులకు ఆ ఒటిపి వివరాలు చెప్పేందుకు చాలామంది వెనుకంజ వేస్తున్నారు. సర్వర్ మొరాయించడం వల్ల మూడు నాలుగుసార్లు ఒటిపి వివరాలు అడగడంతో కొందరు కసురుకుంటున్నారు. దీంతో, చేసేదేమీలేక అలాంటి ఇళ్ల సర్వేను పెండింగులో ఉంచుతున్నారు. వలంటీర్ యాప్‌లోనే కుల గణన సర్వేకు సంబంధించిన విభాగం ఉంటుంది. సర్వర్ సమస్యతో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇబ్బంది పడుతున్నారు. ఓ సర్వే పూర్తి చేయాలంటే తొలుత కుటుంబ సభ్యుడు, తర్వాత సచివాలయ ఉద్యోగి, చివర్లో వలంటీర్ వేలిముద్ర వేసి యాప్‌లోని ప్రశ్నల్ని నింపుతున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక చివర్లోనూ ముగ్గురు

రాత్రి వేళలోనూ సర్వే చేస్తున్న వలంటీర్లు

వేలిముద్రలు వేయాల్సి వస్తోంది. కార్యాలయాల పనివేళల్లో కాకుండా ఉదయం, రాత్రి మాత్రమే సర్వర్ పనిచేయడంతో ఇబ్బంది తలెత్తుతోంది. దీంతో గత కొన్ని రోజులుగా రాత్రి 8 గంటల వరకూ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది కులగణన సర్వే నిర్వహించడం పరపాటిగా మారింది.

జిల్లాలో కుల గణన సర్వే వివరాలు

మొత్తం సచివాలయాలు : 512
కుటుంబాలు : 6,54,491
సర్వే పూర్తయిన కుటుంబాలు: 57,70,93
పెండింగులో ఉన్న కుటుంబాలు: 77,398

ఆలిండియా వెయిట్ లిఫ్టింగ్‌లో నన్నయ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి- రాజానగరం (తూర్పుగోదావరి జిల్లా)

చండీగఢ్ యూనివర్సిటీలో జరిగిన ఆలిండియా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఇ.కోటేశ్వరరావు మూడో స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నాడని విసి కె.పద్మ రాజు తెలిపారు. యూనివర్సిటీలో శుక్రవారం విసి పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు కోటేశ్వరరావును అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న విసి పద్మరాజు

55 కేజీల కేటగిరిలో విశ్వవిద్యాలయ విద్యార్థి కోటేశ్వరరావు బ్రాంజ్ మెడల్ సాధించారని చెప్పారు. ఇటీవల నన్నయ యూనివర్సిటీలో నిర్వహించిన సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అర్హత సాధించిన ముగ్గురు విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారని తెలిపారు. జె.మధుబాబు నాలుగవ స్థానంలో నిలిచారని చెప్పారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ పీఆర్ కళాశాలలో వీరు చదువుతున్నారని తెలిపారు. వీరు అరుణాచల్ ప్రదేశ్ లో జరిగే ఖేలో ఇండియా గేమ్స్‌కు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ కె.శ్రీరమేష్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ బి.రామ్‌గోపాల్, కోచ్ టి.శ్రీఖర్ తదితరులు పాల్గొన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.532 of 2019 in OA No.649 of 2016
Canara Bank, Chandramouli Nagar Branch, Mayuri Homes, Guntur
Versus
M/s Vijaya Sai Cotton Corporation & Others

To:
(CD-1) **M/s Vijaya Sai Cotton Corporation,** Represented By Its Proprietor, Sri Penumalla Sai Suresh Kumar, Door No: 99, Mahalakshmipuram, Etukuru Road, Guntur-522003.
(CD-2) **Sri Penumalla Sai Suresh Kumar, S/o P. Chandra Rao,** Door No:4-13-7/2, 1st Line, Naidupet, Guntur-522003.
(CD-3) **Sri Perumalla Purna Chandra Rao, S/o Venkata Ramaiah,** Door No: 4-13-7/2, 1st Line, Naidupet, Guntur-522003.
(CD-4) **Smt. Perumalla Baby Sirisha, W/o Sai Suresh Kumar,** Door No:4-13-7/2, 1st Line, Naidupet, Guntur-522003.

Whereas in execution of Recovery Certificate dated 02.09.2020 in O.A. No.649 of 2016 for Rs.7,70,43,012/- minus Rs.1,60,20,000/- paid on by way of realizing sale of schedule-A property by applicant bank on different occasions viz. for Rs.40,50,000/- paid on 15.12.2017 and Rs.1,19,70,000/- paid on 29.12.2017 with further interest @ 16.65% p.a. compounded with monthly rests from 20.06.2016 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors / Defendants above named, are hereby informed after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the **proclamation of sale** and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES

SCHEDULE-B: Schedule of property belongs to Sri Perumalla Purna Chandra Rao (Defendant No.3) (Vide Document No.3937/2009):
Item No.1:- All that part and parcel of plot no.1 to an extent of 103 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East 16 feet wider Bazar, West Land belongs to Vavilala Venkateswarulu, South: Plot No.2, North: 24 feet wide road.
Item No.2:- All that part and parcel of plot no.2 to an extent of 147 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East 16 feet wider Bazar, West: Land belongs to Vavilala Venkateswarulu, South: Plot No.3, North: Plot No.1.
Item No.3:- All that part and parcel of plot no.3 to an extent of 182 square yards covered by Sy.No.78/BIB, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wider Bazar, West Land belongs to Vavilala Venkateswarulu, South: Plot No.4, North: Plot No.2.
Item No.4:- All that part and parcel of plot no.4 to an extent of 216 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wider Bazar, West Land belongs to Vavilala Venkateswarulu, South : Plot No.5, North: Plot No.3.
Item No.5:- All that part and parcel of plot no.5 to an extent of 256 square yards covered by Sy.No.78/BIB, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wider Bazar, West: Land belongs to Vavilala Venkateswarulu, South: Land belongs to Viratam Mahalakshmi, North: Plot No.4.
Item No.6:- All that part and parcel of plot no.6 to an extent of 208 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wider Bazar, West 16 feet wide road, South: Land belongs to Viratam Mahalakshmi, North:Plot No.7
Item no.7:- All that part and parcel of plot no.12 to an extent of 204 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: Plot No.17, West: 16 feet wide road, South: Land belongs to Viratam Mahalakshmi North: Plot No.13
Item No.8:- All that part and parcel of plot no.13 to an extent of 204 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: Plot No.18 belongs to G.Venkata Kumar West: 16 feet wide road, South : Plot No.12, North: Plot No.14
Item No.9:- All that part and parcel of plot no.14 to an extent of 204 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: Plot No.19 belongs to G. Naga Venkata Ranga Rao, South: Plot No.13, West: 16 feet wide road, North: Plot No.15
Item No.10:- All that part and parcel of plot no.15 to an extent of 204 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: Temple Site, West 16 feet wide road, South : Plot No.14, North: Plot No.16.
Item No.11:- All that part and parcel of plot no.16 to an extent of 242 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Aren, Guntur District, SRO, Narsaraopet, bounded by: East Plot No.21, West: 16 feet wide road, South : Plot No.15 North: 24 feet wide road
Item No.12:- All that part and parcel of plot no.20 to an extent of 145 square yards covered by Sy.No.78/BIB, Sattenapalli, Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wide road, West : Plot No.14, South: Plot No.19, North: Temple Site.
Item No.13:- All that part and parcel of plot no.21 to an extent of 325 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East : 16 feet wide road, West: Plot No.16, South: Temple Site, North: 24 feet wide road.
Item No.14:- All that part and parcel of plot no.27 to an extent of 194 square yards or 162.96 square meters, covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East :41 feet wide road, South Plot No.26 & Plot No.27 belongs to P.Padmavathi, West: Plot No.23 belongs to P.Koteswara Rao, North: Plot No.28.
Item No.15:- All that part and parcel of plot no.25 to an extent of 163 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East Plot No.29, West 16 feet wide road, South: 20 feet wide Bazar, North: 16 feet wide road.
Item No.16:- All that part and parcel of plot no.29 to an extent of 293 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 20 feet wide road, West : Plot No.25, South: 20 feet wide road, North: 24 feet wide road.
Item No.17:- All that part and parcel of plot no.30 to an extent of 283 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 12 feet wide road, West Land belongs to V.Venkateswarlu, South: 24 feet wide road North: Plot No.31.
Item No.18:- All that part and parcel of plot no.31 to an extent of 196 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wide road, West: Land belongs to V.Venkateswarlu, South Plot No.30, North: Land belongs to Sk.Bikari Saheb.
Item No.19:- All that part and parcel of plot no.38 to an extent of 196 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: Plot No.41, West: 16 feet wide road, South: 24 feet wide road, North: Plot No.39.
Item No.20:- All that part and parcel of plot no.39 to an extent of 198 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East : Plot No.41, West: 16 feet wide road, South: Plot No.38, North: Plot No.40.
Item No.21:- All that part and parcel of plot no.40 to an extent of 85 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East : Plot No.42, West: 16 feet wide, road, South : Plot No.39, North: Land belongs to Sk.Bikari Saheb
Item No.22:- All that part and parcel of plot no.41 to an extent of 294 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East 20 feet wide Bazar, West: Plot Nos.38,39, South: 24 feet wide Bazar, North: Plot No.42 belongs to A.Koteswara Rao

SCHEDULE-C
Schedule of Property belongs to Smt. Perumalla Baby Sireesha (defendant no.4). (Vide document No.5074/2012) Item No.1:- All that part and parcel of plot nos.1,2,3,4 to an extent of 420 square yards out of a total extent of 840 square yards covered by D.No.256 of Reddipalem Village and Panchayat, Guntur Sivaru, Guntur District, SRO, Guntur, bounded by: East : 30 feet wide road, South: Challa Narayana Reddy, West: Land belongs to Gasireddy Venkata Siva Reddy, North: Boundary
(Vide document No.5075/2012) Item No.2:- All that part and parcel of plot nos.1,2,3,4 to an extent of 420 square yards out of a total extent of 840 square yards covered by D.No256 of Reddipalem Village and Panchayat, Guntur Sivaru, Guntur District, SRO, bounded by East: 30 feet wide road, South: Challa Narayana Reddy, West: Land belongs to Gasireddy Venkata Siva Reddy, North: Boundary.
(Vide document No.5076/2012) Item No.3:- All that part and parcel of plot nos. 5 & 6 to an extent of 634 square yards covered by D.No.256 Minjumale Plan of Reddipalem Village and Panchayat, Guntur Sivaru, Guntur District, SRO, Guntur, bounded by: East 30 feet wide road, South: Challa Narayana Reddy, West: Land belongs to Gasireddy Venkata Siva Reddy, North: Boundary.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 10th January, 2024)
(B.N.S.V.S.K.BANGARRAJU) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

పాడి రైతులకేది భరోసా

● ఆదుకోని వైఎస్ఆర్ నష్ట పరిహారం ● రెండేళ్లుగా పెండింగ్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

పశుపోషకులను ఆదుకుంటామని ప్రభుత్వం చెబుతున్న మాటలకు చేతలకు పొంతన లేకుండా పోయింది. పాడి పశువులు చనిపోయి కష్టాల్లో ఉన్న పశు పోషకులను ఆదుకోవడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. తాజాగా ప్రభుత్వం తీసుకు వచ్చిన వైఎస్సార్ పశు బీమా పథకం ప్రీమియంలు చెల్లింపులు లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగడం లేదు. ఆచరణలో నామమాత్రంగా ముందుకు సాగుతోంది.

జిల్లాలో రైతులతోపాటు పశుపోషణే వృత్తిగా చేసుకుని వేలాది మంది జీవిస్తున్నారు. ఒక మేలు జాతి పాడి పశువును కొనడానికి రూ లక్ష, నెల రోజుల జీవానికి (మేక, గొర్రె) వేలు ఖర్చు చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఆనారోగ్య కారణాలతో పశువులు, జీవాలు చనిపోతే లక్షలు, వేలల్లో నష్టపోతున్నారు. అప్పులపాలై కోలుకోలేని విధంగా నష్టపోతున్న కుటుంబాలను వైఎస్సార్ పశు నష్టపరిహారం ద్వారా ఆదుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం భరోసా ఇవ్వడంతో పశుపోషకులు కంపెనీలకు బీమా ప్రీమియంలు నిలిపివేశారు. అయితే చనియిన పశువులకు పరిహారాన్ని ప్రభుత్వం రెండేళ్ళుగా పశుపోషకులకు అందించకుండా నిలిపివేసింది. జిల్లాలో 1502 మంది పశు పోషకులకు రూ. 4 కోట్ల , 53 లక్షల 23 వేలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రయివేటు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతోపాటు, ప్రభుత్వ సాయం అందక వేలాది మంది పశుపోషకులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని వాపోతున్నారు.

నత్తనడకన వైఎస్సార్ పశుబీమా పథకం

జిల్లాలో ఆవులు, ఎద్దులు 36వేలు, గేదెలు 2.83 లక్షలు, గొర్రెలు 2.19 లక్షలు, మేకలు 53 వేలు ఉన్నాయి. తాజాగా ప్రభుత్వం వైఎస్సార్ పశు నష్టపరిహారం పథకాన్ని నిలిపివేసింది. దీని స్థానంలో వైఎస్సార్ పశుబీమా పథకాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చింది. లబ్ధిదారులు ఈ బీమా ప్రీమియంలో అత్యధిక వాటాను ప్రభుత్వం మరికొంత వాటాను పశుపోషకులు చెల్లించాలి. దీనికి తోడు లక్షకుపైగా ఖరీదు చేసే పశువుకు అయినా అత్యల్పంగా రూ. 15 వేలు, అత్యధికంగా రూ. 30 వేలు మాత్రమే బీమా ప్రీమియం చేసేందుకు అవకాశం కల్పించారు. దీంతో ఈ బీమాకు పశుపోషకులు ఆసక్తి చూపడం లేదు.

ఆరు హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు

న్యూఢిల్లీ: దేశంలో ఆరు హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాజస్థాన్ హైకోర్టుకు జస్టిస్ మనీంద్ర మోహన్ శ్రీవాస్తవ, అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ అరుణ్ భన్సాలీ, గౌహతి హైకోర్టుకు జస్టిస్ విజయ్ బిష్ణోయ్, ఉత్తరాఖండ్ హైకోర్టుకు జస్టిస్ రితు బహ్రీ, ఒడిషా హైకోర్టుకు జస్టిస్ చక్రధారి శరణ్ సింగ్, మేఘాలయ హైకోర్టుకు జస్టిస్ ఎస్.వైద్యనాథన్‌లను ప్రధాన న్యాయమూర్తులుగా నియమించేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేశారు. దీనికి సంబంధించి కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

జస్టిస్ అరుణ్ భన్సాలీ, జస్టిస్ విజయ్ బిష్ణోయ్, జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ, జస్టిస్ ఎస్ వైద్యానాథన్, జస్టిస్ చక్రధారి శరణ్ సింగ్, జస్టిస్ రితు బహ్రీలను చీఫ్ జస్టిస్‌లుగా నియమించాలని గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. రాజస్థాన్ హైకోర్టుకు చీఫ్ జస్టిస్‌గా నియమితులైన జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ ప్రస్తుతం అదే హైకోర్టులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. జస్టిస్ అరుణ్ భన్సాలీ, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లు ప్రస్తుతం రాజస్థాన్ హైకోర్టులో న్యాయమూర్తులుగా ఉన్నారు. జస్టిస్ రితు బహ్రీ ప్రస్తుతం పంజాబ్-హరియాణా హైకోర్టులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. జస్టిస్ చక్రధారి శరణ్ సింగ్ ప్రస్తుతం పట్నా హైకోర్టులో, జస్టిస్ ఎస్ వైద్యనాథన్ ప్రస్తుతం మద్రాస్ హైకోర్టులో న్యాయమూర్తులుగా ఉన్నారు.

ఫ్లోరిడాలో కూలిన విమానం

తల్లాహస్సీ : ఫ్లోరిడాలోని ట్రైలర్ పార్క్‌లో గురువారం రాత్రి ఓ విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించినట్లు స్థానిక మీడియా తెలిపింది. సింగిల్ ఇంజిన్‌తో కూడిన బీచ్‌క్రాఫ్ట్ బొనాంజా వి35 క్లియర్ వాటర్ మాల్‌కు దక్షిణంగా ఉన్న బేసైడ్ వాటర్స్ మొబైల్ హోమ్ పార్క్‌లో కూలిపోయింది. విమానం అదృశ్యమయ్యే ముందు అత్యవసర పరిస్థితి తలెత్తిందని (మేడే) పైలెట్ పేర్కొన్నట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ రికార్డైనట్లు అధికారులు తెలిపారు. విమానంలో ఎంతమంది ఉన్నారనే దానిపై స్పష్టత లేదని క్లియర్ వాటర్ ఫైర్ అండ్ రెస్క్యూ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. క్లియర్ వాటర్ మాల్‌కి దక్షిణంగా ఉన్న మొబైల్ హోమ్ పార్క్‌లో చిన్న విమానం కూలిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. పలు మొబైల్ గృహాలు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు.

కెన్యాలో భారీ పేలుడు..

● ముగ్గురు మృతి
● మరో 200 మందికి గాయాలు

నైరోబి : కెన్యా రాజధాని నైరోబీలో భారీ పేలుడు జరిగింది. గురువారం రాత్రి జరిగిన ఈ పేలుడులో ముగ్గురు మరణించగా, సుమారు 200 మందికిపైగా గాయాలపాలయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికార ప్రతినిధి ఐజాక్ ముస్వర్ తెలిపారు. నైరోబీలోని ఎంబాకాసిలోని స్టైలైన్ ఎస్టేట్ సమీపంలో కంటైనర్ కంపెనీలో పేలుడు జరిగింది. దీంతో చుట్టుపక్కల ప్రాంతమంతా మంటలు వ్యాపించాయి.

గ్యాస్ కంటెయినర్‌లతో లోడైన ట్రక్కు పేలడంతో దుస్తులకు సంబంధించిన గొడౌన్‌లో మంటలు చెలరేగాయి. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. భారీగా ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రమాదం తీవ్రతకు కంపెనీకి చెందిన రెండు భవనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అనేక అపార్ట్‌మెంట్ సముదాయాలకు మంటలు వ్యాపించాయి. పలు వాహనాలు, నివాసాలు దగ్ధమయ్యాయి. వందల సంఖ్యలో గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవరంగపుర, అహ్మదాబాద్-380009.
శాఖ కార్యాలయం: #76-8-10/1, ఫ్లాట్ నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012.

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(13) తో చదువుతూ రు/ఎస్ 13(2) నోటీసు.

మీరు, కింద పేర్కొన్న రుణగ్రహీత/ తనఖాదారుకి, కంపెనీ మీకు వ్యతిరేకంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు రిజిస్ట్రర్ పోస్ట్ యాక్ట్ ద్వారా మీకు చట్టంలోని 13(2) కింద నోటీసు పంపబడిందని మీకు తెలియజేస్తున్నాము. రుణగ్రహీత బకాయిలు అందచేయబడలేదు. అందువల్ల మీరు నోటీసు తీసుకుని, ఈ పబ్లికేషన్ తేదీ నుండి 60 రోజులలోపు వడ్డీతోపాటు పేర్కొన్న ఖాతాకు వ్యతిరేకంగా పేర్కొన్న బకాయి రుణ మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరుతున్నారు. లేని పక్షంలో చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) కింద కంపెనీ మీ పై చర్య తీసుకుంటుంది. పేర్కొన్న సెక్యూరిటీని వడ్డీలు మరియు ఖర్చులతో దాని బకాయిలను గ్రహించడం ద్వారా కంపెనీకి అందుబాటులో ఉన్న మరే ఇతర నివారణకు పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు అందించబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

క్ర.నం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల పేర్లు	లోన్ ఎకౌంట్ నెం.	ఎన్‌పిఏ తేదీ మరియు డిమాండ్ నోటీసు తేదీ	రూ./ ప్రకారం బాకాయి మొత్తం
1	**1. శ్రీలక్ష్మి జనరల్ స్టోర్స్,** డో.నం.15-1-61, మార్కెట్ ఏరియా, వార్డు 20, మున్సిపల్ భవనం ఎదురు, తెనాలి-522201, ఆంధ్రప్రదేశ్. **ఇక్కడ కూడా :** వార్డు నం.3, బ్లాక్ నం.1, టి.ఎస్.నం.308, ఆర్సిసి గ్రౌండ్ ఫ్లోర్, ఒకటవ అంతస్తు, తెనాలి ఇ- దిస్ మరియు గౌరీ శంకరరావు, ప్రొప్రైటర్. ఎన్-ఎమ్ రోడ్డు, ఎస్-టిపెహ, తెనాలి-522201. **2. సుబ్బారావు అద్దేపల్లి,** డో.నం.15-6-9, కోటి రెడ్డి ఫ్యాక్టరీ రోడ్డు, మున్సిపాలిటీ భవనం, మార్కెట్ ఏరియా, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522202. **3. రాజేశ్వరి అద్దేపల్లి,** డో.నం.15-6-9, కోటి రెడ్డి ఫ్యాక్టరీ, రోడ్డు మున్సిపాలిటీ భవనం, మార్కెట్ ఏరియా, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522202.	12084931	ఎన్‌పిఏ తేదీ : 02.01.2024 డిమాండ్ నోటీసు తేదీ : 15.01.2024	రూ.18,16,866.40/- 10-01-2024 నాటికి మరియు భవిష్యత్ మరియు ఒప్పంద వడ్డీ వాస్తవికత వరకు కలిసి యొరువ్యచ్చిక ఖర్చులు, ఖర్చు మరియు ఛార్జీలు మొదలైనవి.
	4. శ్రీనివాసరావు అద్దేపల్లి, డో.నం.15-6-9, కోటి రెడ్డి ఫ్యాక్టరీ రోడ్డు, మున్సిపాలిటీ భవనం, మార్కెట్ ఏరియా, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522202. **5. మహేష్‌బాబు అద్దేపల్లి,** డో.నం.15-6-9, కోటి రెడ్డి ఫ్యాక్టరీ రోడ్డు, మున్సిపాలిటీ భవనం, మార్కెట్ ఏరియా, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522202.			

సెక్యూరిటీల షెడ్యూల్ : తెనాలి మార్కెట్ ఏరియా వద్ద ఉన్న టి.ఎస్.నం.308, బ్లాక్ నం.1, వార్డు నం.3, డో.నం.15-1-61 మరియు అన్ని సౌలభ్య హక్కులతో పాటు మరియు ఇతర హక్కులు మరియు పేర్కొన్న ఫ్లాట్లకు సంబంధించి ఆస్తికి, ఆ ఫ్లాట్ల క్రింది విధమైన హద్దులు : గ్రౌండ్ ఫ్లోర్ యొక్క కొలిచే బిల్టప్ జిఎఫ్ 236 చ.అ.లు. మరియు ఎఫ్‌ఎఫ్ 236 చ.అ.లు. + పై షెడ్యూల్ 1 లో వివరాలలో వివరించిన సరసు ఫ్లాట్ పై నిర్మించబడిన అప్పర్ ఫ్లోర్లతో కలిపి ఏరియాలు మరియు పేర్కొన్న భవనాలకు అందుబాటులో ఉన్న ప్రాంతాలు మరియు సౌకర్యాలు మరియు ఏ భవనాలు మరియు క్రింది విధమైన హద్దులు : తేది : 25.08.2004, గౌరవ విభజన డీడ్ 4677/2004 లో బి-షెడ్యూల్ 1వ అంశం క్రింద ఫ్లాట్ ట్రిప్ లో ఆస్తికితో కలిపి పేర్కొన్న ఫ్లాట్లకు అప్రోచ్ రోడ్డు మరియు ఉపయోగించే కొలత 27.7 చ.గ.లు. **ఉత్తరం :** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** ఈ ఆస్తి గోడ వైపు ఎమ్.నాగరత్నం మొదలైనవారి ఆస్తి, **తూర్పు :** ఈ ఆస్తి మరియు గౌరీ శంకరరావు ఆస్తి మధ్య ఉమ్మడి గోడ, **పడమర :** ఈ ఆస్తి మరియు తవ్వ శ్యామ్ ప్రసాదరావు